తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
14 నవంబర్ 2026

రామగుండం పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

ప్రజల ఉపాధి స్థితిగతుల వివరాల సేకరణకు సహకరించాలి
ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



అంతర్గాం, జనంసాక్షి : జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీని ఆమె కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఉపాధి, నిరుద్యోగం, స్వయం ఉపాధి, కార్మికుల పని పరిస్థితులు, ఆదాయ వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాల్లో మొదట కుటుంబాల సాధారణ వివరాలను సేకరించి, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా ఎంపిక చేసిన కుటుంబాల నుంచి వరుసగా మూడు నెలల పాటు నెలకు ఒకసారి వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు. సర్వేలో భాగంగా కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల విద్యార్హతలు, చదువు మానేసిన వారు, ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి తదితర వివరాలను సేకరిస్తారు. రోజువారీ కూలీ పనులు చేసేవారి విషయంలో వారంలో చేసిన పని, పని చేసిన గంటలు, పొందిన వేతనం వంటి వివరాలను నమోదు చేస్తారు. మహిళల స్వయం ఉపాధి, ఆదాయ వివరాలతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ వర్కర్ల వివరాలను కూడా సేకరిస్తామని తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సరైన వివరాలు అందించి, సర్వే విజయవంతానికి సహకరించాలని గుర్రం శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నీలకంటి రాము, మున్సిపల్ వార్డు ఆఫీసర్ సాయికృష్ణ, మున్సిపల్ మెప్మా విభాగం సిబ్బంది, ఆర్పీలు ఆవునూరి స్వరూప, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

జీరో టిల్లేజ్‌తో మొక్కజొన్న సాగు చేయాలి

దుక్కి ఖర్చులు తగ్గింపు.. నేల ఆరోగ్యానికి ఎంతో మేలు
నీటి ఆదాతో పాటు భూసారం పెంపు



సిరికొండ, నవంబర్ 13 (జనం సాక్షి) : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ప్రయోజనాలు పొందేందుకు జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేపట్టాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఈ పద్ధతిలో భూమిని దున్నాల్సిన అవసరం లేకుండానే గత పంటకు సంబంధించిన అవశేషాలను పొలంలో అలాగే ఉంచి, ప్రత్యేక యంత్రాల సహాయంతో మొక్కజొన్న విత్తనాలను నేరుగా విత్తుకోవచ్చు. దీనివల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీరో టిల్లేజ్ సాగులో ప్రధానంగా దుక్కి ఖర్చులు తగ్గుతాయి. భూమిని దున్నాల్సిన అవసరం లేకపోవడంతో సమయం, ఇంధనం ఆదా అవుతాయి. పంట అవశేషాలు నేలపై కప్పుగా ఉండటం వల్ల నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుంది. ఫలితంగా నీటి వినియోగం తగ్గుతుంది. నేలలో సేంద్రియ కార్బన్, సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుంది. అంతేకాకుండా వానపాములు, సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి నేల జీవవైవిధ్యం అభివృద్ధి చెందుతుంది. ఈ విధానంలో సకాలంలో విత్తనాలు విత్తుకునే అవకాశం ఉండటంతో పంట సాగులో ఆలస్యం తగ్గుతుంది. ముఖ్యంగా పంట అవశేషాలను పొలంలోనే ఉంచడం వల్ల నేలపై రక్షణ పొర ఏర్పడి నేల కోతను నివారించడంలో కూడా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యంలో వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నతో పాటు ఇతర ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి. స్థానిక నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంచుకోవాలి. రైతులు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకొని జీరో టిల్లేజ్ విధానాన్ని అనుసరించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

ఇద్దరు రాజస్థాన్ అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

రిమాండ్‌కు తరలింపు
పలు రాష్ట్రాల్లో ఏటిఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడుతున్న
అంతరాష్ట్ర ముఠా : వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 13, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎస్ఐబి ఏటిఎంను దొంగలించిన రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ఏఫ్రిల్,4 న తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఉన్న ఎస్‌బిఐ ఏటిఎం యంత్రాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న 6,06,100 నగదును చోరి చేయడంతో పాటు ఏటిఎం యంత్రాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై హిటాచీ పేయింట్స్ సర్వీసెస్ కంపెనీ ఛానల్ మేనేజర్ దాడిగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సిసిటివి ఫుటేజ్, సాంకేతిక, ఇతర శాస్త్రీయ ఆధారాల ఆధారంగా నిందితులను రాజస్థాన్‌కి చెందిన ఎ1. బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ, ఎ2. గోపాల్ తేజారామ్ బవారీలుగా గుర్తించి వారిని అందులోకి అరెస్ట్ చేసి విచారించగా గతంలో రాజస్థాన్, మహరాష్ట్ర పలు ఏటిఏం చోరీలకు పాల్పడినట్లు విచారణలో తెలగా శుక్రవారం నిందుతులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఏటిఎం కేంద్రాలు, బ్యాంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు ప్రజలు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కేసును చేధించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

సుందరగిరి శివారులో రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి మట్టికుప్పను ఢీకొట్టి పల్టీ కొట్టిన కారు



చిగురుమామిడి నవంబర్ 13 (జనంసాక్షి):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది.తణుగుల గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు(వీరిలో దాదాపు అందరూ మైనర్లే) చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో జరిగిన ఓ వివాహ శుభకార్యానికి హాజరయ్యారు.అనంతరం స్విఫ్ట్ డిజైర్ కారులో తిరిగి తమ స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో సుందరగిరి శివారులోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పను బలంగా ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరిద్దరికి స్వల్ప గాయాలు కాగా,మిగతా వారందరూ పెను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు.ర్యాష్ డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానిక గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.పూర్తి వివరాలు తెలియసి ఉంది.

10+2 విధానానికి స్వాగతం..

బడ్జెట్ పాఠశాలలకు వెసులుబాటు కల్పించాలి

టీఆర్ఎస్ఎంఏ గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి) : 2027-28 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలో అమలు చేయనున్న 10+2 విద్యా విధానాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (టీఆర్ఎస్ఎంఏ) గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు తెలిపారు. 11, 12వ తరగతులను పాఠశాల విద్యలో విలీనం చేయడం ద్వారా విద్యార్థుల్లో మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. అయితే ఇప్పటికే ఉన్న గుర్తింపు పొందిన పాఠశాలలను సులభంగా అప్‌గ్రేడ్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బడ్జెట్ పాఠశాలలకు అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, అర్హులైన ఉపాధ్యాయుల నియామకం ఆర్థిక భారంగా మారుతుందని పేర్కొన్నారు. సైన్స్ గ్రూపులతో పాటు ఇతర సబ్జెక్టుల నిర్వహణకు అవసరమైన వనరులు సమకూర్చుకోవడం చిన్న పాఠశాలలకు కష్టమన్నారు. ప్రస్తుతం 3,241 జూనియర్ కళాశాలల భవిష్యత్తుపైనా స్పష్టత అవసరమని తెలిపారు. కేరళ తరహాలో అర్హత, మౌలిక సదుపాయాలున్న పాఠశాలలకే ఉన్నత మాధ్యమిక తరగతుల నిర్వహణకు అనుమతించాలని సూచించారు. అప్‌గ్రేడేషన్ నిబంధనలు, అనుమతులు, ఉపాధ్యాయ అర్హతలు, పరీక్షల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. పాఠశాలలకు తగిన గదుపు, వెసులుబాటు కల్పించి విద్యార్థులకు, యాజమాన్యాలకు నష్టం కలగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక



మంథని, నవంబర్ 13, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొత్తవర్ల సదానందం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో సదానందం బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా వ్యతిరేక విదానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరితో పాటు పార్టి విధి విదానాలు నచ్చక పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు సదానందం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతలపూడి దేవేందర్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు కాసిపేట సమ్మయ్య ,మాజీ యూత్ అధ్యక్షులు కాసిపేట రమేష్ ,కాసిపేట ప్రభాకర్ నాంపెల్లి దేవయ్య, కాసిపేట్ ఫణి పాల్గొన్నారు.

భీమారం మండల కేంద్రంలో మాలల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



ఉమ్మడి మేడిపల్లి,నవంబర్ 13 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా నవంబర్ 15న కోరుట్లలో నిర్వహించనున్న పాత తాలూకా స్థాయి మాలల మహాసభను విజయవంతం చేయాలని -- మాల సంఘాల నాయకుల పిలుపునిచ్చారు. ఆదివారం కోరుట్ల పట్టణంలో నిర్వహించనున్న పాత తాలూకా స్థాయి మాలల మహాసభ పోస్టర్‌ను ఈరోజు భీమారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.మెట్టుపల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల పరిధిలోని మాల కుల బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఎస్సీ కుల వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల సవరణ తదితర అంశాలపై తమ హక్కుల సాధన కోసం నిర్వహించనున్న ఈ మహాసభకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఐక్యతను చాటాలని మాల సంఘాల నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో నెల్లుట్ల ప్రభాకర్, బక్కూరి నరేష్, అంగడి ఆనంద్, కోట లక్ష్మి నర్సయ్య, జంగా నరేష్, ఊరుమడ్ల చిన్న రాజాం, కంచి రమేష్, పింజరి శివకుమార్, గంగ నర్సయ్య, అరే నర్సయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



లింగంపేట్ నవంబర్ 13(జనం సాక్షి)లింగంపేట మండల కేంద్రంలోని ఆయా పార్టీలకు చెందిన పలువురు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీలోఎల్లారెడ్డి నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో వాటిలో చేరారు ఆయా పార్టీలకు చెందిన యువకులు, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.లింగంపేట్ పట్టణానికి చెందిన యువ నాయకులు తాగూర్.ఒడ్డే మహేష్.సుప్పల నారాయణ.బోనాల్ మాణిక్యం. చాకలి అశోక్.అరవింద్.నాగరాజు.సాయిలు.బెస్త పోచయ్య.కాశీరాం.రాజు వీరితో పాటు సుమారు 30 మంది టిఆర్ఎస్ పార్టీ లో చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కొరకు కష్టపడి పని చేయాలని రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు పోకల సాయిరాం.జిల్లా యూత్ అధ్యక్షుడు జైల్ సింగ్. మహిళా అధ్యక్షురాలు సావిత్రి. సెక్రటరీ మహేందర్.మండల సీనియర్ నాయకులు.రమేష్.ఆరీఫ్ సంగయ్య రాహూఫ్.ఖాజా.శ్రీరామ్.చాకలి అనిల్.తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే ఇవ్వాలి

పైవేటు వారు దక్కించుకుంటే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటాం

గోదావరిఖని, జనంసాక్షి :తెలంగాణ లో ఉన్న బొగ్గు గనుల ను సింగరేణి కే కేటాయించాలని, టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు వారు దక్కించుకుంటె బొగ్గు ఉత్పత్తి ని అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లి లో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన వారు జరిగిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కే కేటాయించాలని, వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సింగరేణి మనుగడకే ప్రమాదమని , ప్రైవేటు వారు బ్లాక్ లను దక్కించు కుంటే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా సమ్మె నోటీసు లో ఒప్పుకున్న డిమాండ్ మేరకు నెల రోజుల్లో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు నియామక పత్రాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా, యాజమాన్యం ప్రభుత్వం పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా 149 మంది పెండింగ్ డిపెండెంట్ లకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మారుపేర్లు డిపెండెంట్ లకు నియామక పత్రాలు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. మెడికల్ బోర్డును ఆపవద్దని, దరఖాస్తు చేసుకున్న వారందరినీ అన్ ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు.కొన్ని కార్మిక సంఘాలు



కోర్టుకు పోవడం వల్ల స్ట్రక్చర్ సమావేశాలు జరగడం లేదని, దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 17, 18, 19 తేదీల్లో నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే సమ్మె కు వెళ్తామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, ముస్కె సమ్మయ్య, అన్ని బ్రాంచీల కేంద్ర కార్యవర్గ సభ్యులు, బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

ఏడిఏ సుధా మాధురి

లింగంపేట్ నవంబర్ 13(జనం సాక్షి)యాసంగిలో సన్నా చిన్నకారు రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ఎల్లారెడ్డి ఏడిఏ సుధా మాధురి రైతులకు సూచించారు. శుక్రవారం లింగంపేట మండలంలోని మంభోజిపేట్, బోనాల్ గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుధ మాధురి మాట్లాడుతూ ఎలినో ప్రభావం నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటి పోగే అవకాశాలు ఉన్నందున రైతులు ఆరుతడి పంటలే సాగు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు అంతేకాకుండా కూరగాయలు ఆరుతడి పంటలు సాగు చేసుకున్నట్లయితే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, పరీక్ష ఫలితాల ఆధారంగా పంట అవసరాలకు సరిపడా సమతుల్య ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించాలని సూచించారు. దీనివల్ల ఎరువుల అనవసర వినియోగాన్ని తగ్గించడంతో పాటు భూసారాన్ని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా పంట కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు నేలలో



సేంద్రియ కర్బన శాతాన్ని పెంచి భూసారాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సదినం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోనాల గ్రామ సర్పంచ్ గమిర్య నాయక్ , మంభోజిపేట్ సర్పంచ్ నరసింహులు, ఉపసర్పంచ్లు, కురుమ సాయిలు, లింగం, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, వార్డు సభ్యులు, నీల సాయిలు, అంజాగౌడ్, పార్వయ్య, చాకలి అంజవ్వ.. అశోక్ గౌడ్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్యలక్ష్మి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆపిల్ కిడ్స్ పాఠశాలపై విచారణ చేయాలి

: ఏబీవీపీ డిమాండ్

కమాన్ పూర్, నవంబర్ 13, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాల యాజమాన్యం వెంకటరెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో చెలగాటమాడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగపల్లి అభి తీవ్రంగా ఆరోపించారు. గురువారం పాఠశాలను పరిశీలించిన అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగినంత మంది అధ్యాపకులు లేరని, ఉన్నవారికి కూడా నకిలీ (డొంగ) డిగ్రీ పేర్లు తగిలించి యాజమాన్యం తల్లిదండ్రులను మోసం చేస్తోందని అభి ఆరోపించారు. అంతేకాకుండా, పాఠశాలలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని తెలిపారు. పాఠశాల క్రీడా మైదానం మొత్తం పెద్దపెద్ద రాళ్లు, బండలతో నిండిపోయి ఉండటంతో చిన్నారులు ఆడుకునే సమయంలో కిందపడి నిత్యం గాయాల పాలవుతున్నారు. పాఠశాలలో పిల్లలకు కనీసం తాగునీటి వసతులు లేవని, బాత్రూంలు అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధిక ఫీజుల దృష్టి పెడుతున్న వెంకటరెడ్డికి విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతపై ఏమాత్రం శ్రద్ధ లేదని విమర్శించారు. తక్షణమే మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), విద్యాశాఖ అధికారులు స్పందించి, ఆపిల్ కిడ్స్ పాఠశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నకిలీ అధ్యాపకుల సర్టిఫికెట్లను తనిఖీ చేసి, కనీస వసతులు కల్పించని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన ఆలయ చైర్మన్ గుండా రాజు

మంథని, నవంబర్ 13, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పలు పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. గౌతమేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు గుండా రాజు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గోదావరి పుష్కర ఘాటు వద్ద భారీ శివుని విగ్రహ ఏర్పాటు, మంథని గోదావరి పుష్కర ఘాటుకు కీ.శే. శ్రీపాదరావు, మాజీ స్పీకర్ పేరు నామకరణం చేయుట, బోయినిపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, బోయినిపేట లక్ష్మీ దేవర ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, బోయినిపేటలో పట్టణ దవాఖానాకు భవన నిర్మాణం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గుండా రాజు మాట్లాడుతూ.. మంథని గోదావరి పుష్కర ఘాటును ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా లని, బోయినిపేటలో తాగు నీటి, వైద్య సౌక ర్యాలు మెరుగుపరచాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.



విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల పాత్ర అంశంపై అవగాహన సదస్సు

శ్రీ భాషిత పాఠశాలలో ప్రముఖ మోటివేటర్‌తో స్పీచ్



ఆర్మూర్, నవంబర్ 13 (జనంసాక్షి):ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై గురువారం తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ శ్రీహరి తిరునగరి,పేరెంట్ కోచ్ మహిపాల్,ప్రసంగకర్తలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల వ్యక్తిత్వ వికాసం,క్రమశిక్షణ, మానసిక ఆరోగ్యం ,పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావడం,విద్యాపరమైన విజయాల లో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ముఖ్యంగా కౌమార దశలో ఉన్న విద్యార్థుల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం,వారితో స్నేహపూర్వకంగా సంభాషించడం,నాణ్యమైన సమయాన్ని కేటాయించడం,సానుకూల కుటుంబ వాతావరణాన్ని కల్పించడం ఎంతో అవసరమని వివరించారు.ఒక మంచి విద్యార్థిగా ఎదగాలంటే క్రమశిక్షణ,సమయపాలన,పట్టుదల,నిరంతర సాధన, గురువుల పట్ల గౌరవం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ, ప్రోత్సాహం, పాఠశాలతో సహకారం ముఖ్యమని వివరించారు.ఈ సదస్సులో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పాఠశాల చేపట్టిన కార్యక్రమాన్ని తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రబీ సాగులో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీ.ఎస్ సంజయ్ జాజు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి: రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని, రైతులను వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. కూరగాయలు వంటి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశించారు.శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీజీరాంజీ పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ, రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని అన్నారు. పంటల వైవిధ్యీకరణ, పంటల ఉత్పాదకత పెంపు, రైతు రిజిస్ట్రీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ, కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా చూడాలని స్పష్టం చేశారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాల నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం సేకరణ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యాశాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వీబీజీరాంజీ కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జలసిరి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ లో వర్షాలు అనుకూలించడం వల్ల జిల్లాలో రైతులు అధిక విస్తీర్ణంలో వరి సాగు చేశారని, దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో వస్తున్నాయని, మంచి ధర లభిస్తోందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. అయితే ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో యాసంగిలో వరి సాగు చేయడం ఎంతమాత్రం తగదని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఏఓ వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



ఆర్మూర్,నవంబర్ 13(జనంసాక్షి):ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలు, పరిశోధనాత్మక దృక్పథం మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల సెక్రటరీ, కరస్పా ండెంట్ అల్జాపూర్ దేవేందర్ అన్నారు.ఆర్మూర్ క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులలో భాగంగా ప్రాజెక్ట్ స్టేజ్- ప్రదర్శనను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రెండు ముఖ్యమైన ప్రాజెక్టులను రూపొందించి వాటి పనితీరు, సాంకేతిక అంశాలు, ఉపయోగాలు మరియు భవిష్యత్తులో వాటి అనువర్తనాలను వివరించా రు.ఎలక్ట్రిక్ కార్గో ట్రాలీ రూపకల్పన మరియు తయారీ,ఫ్లాక్స్ ఫైబర్ రీన్‌ఫోర్స్డ్ కాంపోజిట్ పదార్థాల యాంత్రిక లక్షణాల ప్రయోగాత్మక అధ్యయనం ,మూల్యాంకనం ప్రాజెక్టులతో సాగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కటకం శ్రీనివాస్,డైరెక్టర్ అల్జాపూర్ వీరేందర్ విద్యార్థులను అభినందిం చారు.మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.వి.వేద ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్ ,డిజైన్, ఫ్యాబ్రికేషన్,పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తెలిపారు .ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులకు విభాగ అధ్యాపకులు తగిన మార్గదర్శకత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు,ప్రాజెక్ట్ గైడ్లు,నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు పసుపు అమ్మకంపై తొందర వద్దు

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి



ఆర్మూర్,నవంబర్ 13 (జనంసాక్షి):సాంగ్లీ మార్కెట్లో పసుపు ధర పెరగడం రైతులకు హర్షించదగ్గ విషయమని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఏపీఈడీఏ ద్వారా రైతులు నేరుగా పసుపు ఎగుమతి చేసే అవకాశాన్ని కేంద్రం కల్పిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని, పసుపును ఇతర దేశాలకు ఏగుమతి చేసి మంచి ధరను పొందాలని పేర్కొన్నారు.రైతులు సేంద్రియ పసుపు వ్యవసాయానికి ప్రాధాన్యత నిస్తే విదేశాల్లో భారీ డిమాండ్ ఉందని స్పష్టం చేశారు.పసుపు రైతులకు ధర పెరగడానికి కృషి చేసిన జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ కి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు శేషగిరి లింగం,జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టి బాజన్న ఉన్నారు.

ఉపాధి హామీ పనిపై సమీక్ష చేసిన ఏపీడీ



పెద్ద కొడప్గల్ నవంబర్ 13 (జనంసాక్షి): మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై అడిషనల్ పీడీ (డిఆర్డిఓ) కుటుంబరావు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా సంఘం భవనాలు, పాఠశాలలో మూత్రశాలాలు, అంగన్వాడి భవనం, గ్రామ పంచాయతీ భవనంకై దరఖాస్తు పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, టీఏ సతీష్, సర్పంచ్లు, సెక్రటరీలు, ఎఫ్ఏలు ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు క్రమశిక్షణే పునాది



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి:నగరంలోని స్థానిక సెయింట్ జేవియర్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఉత్సాహంతో కళకళలాడింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పాకాల నరసింహారావు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు మంచి నడవడిక, నైతిక విలువలు అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లతా గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చిల్డ్రన్స్‌డే ఆకృతిలో మానేరు విద్యార్థులు



కరీంనగర్, క్రైమ్ నవంబర్ 13 (జనంసాక్షి) :బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు వినూత్న తరహాలో ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులంతా ఒకచోట చేరి చిల్డ్రన్స్ డే ఆకృతిలో నిలబడి చిన్నారులందరికి ముందస్తుగా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డిలు విద్యార్థుల సృజనాత్మకతను, సమష్టి కృషిని అభినందించారు. బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఇన్‌చార్జీలు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నలందాలో విద్యార్థుల సంబరాలు

కనువిందు చేసిన విద్యార్థుల ఎన్నికలు,బాలల దినోత్సవ వేడుకలు.



ఆర్మూర్,నవంబర్ 13(జనంసాక్షి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ లో విద్యార్థి నాయకుల ఎన్నికలు, బాలల దినోత్సవ వేడుక సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి .పాఠశాల ఆవరణలో సందడి వాతావరణాన్ని నెలకొల్పి,అందరినీ కనువిందు చేశాయి.ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు రవి గౌడ్, శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత,నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవలసిన ఆవశ్యకతను వివరించారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు విలువను తెలుసుకుంటూ ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు వేశారు.ఈ ఎన్నికల్లో హెడ్‌బాయ్‌గా అబ్దుల్ అర్హాన్,హెడ్‌గర్ల్‌గా ప్రణీత ఎన్నిక య్యారు. విద్యార్థుల మద్దతుతో నాయకులుగా ఎన్నికైన వీరు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,విద్యార్థులకు ఇచ్చిన వాగ్దానాలను అతి త్వరలో నెరవేరుస్తామని ప్రకటించారు.పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు యాజమాన్యం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చందనోత్సవం కార్యక్రమానికి స్పీకర్‌కు ఆహ్వానం



మల్యాల నవంబర్ 13 (జనం సాక్షి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు దేవస్థానంలో నవంబర్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న చందనోత్సవం మహా సంప్రోక్షణ మహోత్సవాలకురాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను వికారాబాద్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు అధికారులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనారెడ్డి, సూపరింటెండెంట్ సునీల్ కుమార్,వేద పండితులు రాజేశ్వర శర్మ,ఉపప్రధాన అర్చకుడు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీతో సొంతింటి కల నెరవేరిన వేళ

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



వీణవంక నవంబర్ 13(జనం సాక్షి) వీణవంక పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీతో సొంతింటి కల నెరవేరుతున్న తరుణంలోనూతన నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు ఇందిరమ్మ ఇండ్లుసొంతింటి కల అనేది ప్రతి పేదవాడి కల అని అలాంటి కలను కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు .గ్రామంలో లబ్ధిదారులు ప్రణవ్ బాబుకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జీవితంలో ఇళ్లు కట్టుకుంటామా లేదా అని అందోళన చెందామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇళ్లు మంజూరు చేసిందని మా కలలకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీకి,ఇంచార్జి ఒడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.అంతేకాకుండా నూతన నిర్మించిన ఇండ్లలో గృహప్రవేశం ఏర్పాటు చేసి.రెబ్బెను కట్ చేసి ప్రారంభించారు.నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రణవ్ బాబు వారికి ఘనంగా సన్మానించారుఅనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామని దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరుతుందని అన్నారు.లబ్ధిదారులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇల్లు లేని సొంతింటి కల ఎదురు చూస్తున్నామని ఆ కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని లబ్ధిదారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు,జిల్లా మంత్రులకు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ ఎండి సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతిరెడ్డి,పంజాల సతీష్ గౌడ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,గ్రామ సర్పంచులు జడల శ్రీకాంత్,వావినీల సత్యనారాయణ,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,కామిడి శ్రీపతి రెడ్డి,మాదాసి సునీల్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మేక వీరయ్య,పర్లపల్లి రమేష్,తోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు ఆయా గ్రామాల నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్‌లో చేయూత కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభం

ఇల్లంతకుంటలో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కవ్వంపల్లి.. మండలంలో 670 మందికి మంజూరు పత్రాలు



ఇల్లంతకుంట, నవంబర్ 13 (జనంసాక్షి): నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం కింద నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీకి మానకొండూర్ నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ ఫంక్షన్ హాల్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని 670 మంది లబ్ధిదారులకు కొత్త పెన్షన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, నిరుపేద కుటుంబాలకు ధైర్యం, వయోవృద్ధులకు భరోసా, పేద మహిళలకు ఆత్మగౌరవం కల్పిస్తుందని అన్నారు. పేదల కష్టాలకు అండగా నిలవడం, కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆసరా కల్పించడం, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపడమే చేయూత పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కొత్త పెన్షన్ల మంజూరులో వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. దివ్యాంగులు మరణించిన సందర్భంలో వారి జీవిత భాగస్వామికి కూడా పెన్షన్ అందించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారంకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత గొప్పదని ఎమ్మెల్యే అన్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడంతోపాటు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే కార్యక్రమమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు.ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు భరోసారేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని అన్నారు. సహజ మరణమైనా, ప్రమాదవశాత్తు మరణించినా ఉచిత బీమా కింద రూ.5 లక్షలు అందజేయనున్నట్లు వివరించారు. ఈ పథకాన్ని ఈ నెల 19న సిరిసిల్లలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో వై. శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, నాయకులు అంతగిరి వినయ్ కుమార్, అరుకాల నవీన్, కోలపురి అంతగిరి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల పుష్పలతతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

ఉపాధ్యాయుల పాత్రలో విద్యార్థులు - ఆకట్టుకున్న బోధన



రుద్రంగి, నవంబర్ 13(జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ అధ్యక్షత వహించగా, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యాధ్నీ, విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను స్వీకరించారు. తమ తోటి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ, తరగతులను సమర్థవంతంగా నిర్వహించారు. చిన్నారుల బోధనా తీరు ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ ...భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని, పిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమని, అందుకే ఆయనను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలుస్తారని అన్నారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భీంగల్ మండల అభివృద్ధికి ఎంపీ ధర్మపురి అర్వింద్ భారీ నిధుల కేటాయింపు

ఎంపీ ధర్మపురి అర్వింద్, డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు

తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు అరే రవీందర్



భీంగల్ నవంబర్ 13 జనం సాక్షి :నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అర్వింద్ భీంగల్ మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ భీంగల్ మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ వీబీ-జీ రామ్‌జీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 28 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.4 కోట్ల 20 లక్షలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులకు రూ.17 లక్షల 70 వేలు మంజూరు చేయడంతో భీంగల్ మండలానికి మొత్తం రూ.4 కోట్ల 37 లక్షల 70 వేల నిధులు సమకూరాయని బీజేపీ మండల అధ్యక్షులు అరే రవీందర్ తెలిపారు.విద్యారంగ అభివృద్ధికి రూ.4.20 కోట్లువీబీ-జీ రామ్‌జీ పథకం కింద ఒక్కో అదనపు తరగతి గది నిర్మాణానికి రూ.15 లక్షల చొప్పున మొత్తం 28 తరగతి గదుల నిర్మాణానికి రూ.4.20 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా పిప్రి గ్రామానికి 2, కుప్కాల్ గ్రామానికి 1, చెంగల్ గ్రామానికి 3, బడాభీంగల్ గ్రామానికి 4, దేవక్కపేట గ్రామానికి 2, జాగిర్యాల్ గ్రామానికి 3, ముచ్కూర్ గ్రామానికి 1, పాలికొండ గ్రామానికి 6, బెజ్జోర గ్రామానికి 3, మెండోర గ్రామానికి 3 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి.ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతను అధిగమించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ఈ కేటాయింపులు దోహదపడతాయని అరే రవీందర్ పేర్కొన్నారు.మౌలిక వసతుల కల్పనకు ఎంపీ ల్యాడ్స్ ద్వారా రూ.17.70 లక్షలుఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా భీంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.17.70 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో కుప్కాల్ గ్రామంలోని గిరిజన సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.4.95 లక్షలు, ముచ్కూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4.95 లక్షలు కేటాయించారు.అదేవిధంగా పురానిపేట, చెంగల్ గ్రామాలకు ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటుకు ఒక్కొక్క గ్రామానికి రూ.1.30 లక్షల చొప్పున, బాచన్‌పల్లి గ్రామానికి రూ.1.30 లక్షలు, కుప్కాల్ గ్రామానికి 2 లైట్లకు రూ.2.60 లక్షలు మంజూరు చేశారు.ఒకే మండలానికి రూ.4.37 కోట్లకు పైగా నిధులువిద్యారంగ అభివృద్ధితో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఒకే మండలానికి రూ.4 కోట్ల 37 లక్షల 70 వేల నిధులు మంజూరు కావడం భీంగల్ మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అరే రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా భీంగల్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ గారికి, నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి గారికి భారతీయ జనతా పార్టీ భీంగల్ మండల శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో భీంగల్ మండలంలోని గ్రామాలు, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట గంగాధర్ ఉపాధ్యక్షులు తక్కురి అంజయ్య కొట్టాల మోహన్ బీజేవైఎం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్‌చంద్ సుంకరి గంగాధర్ మల్లెల రమేష్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రమావతి వెంకటేష్ రాజ్ కుమార్ భూత అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

కరీంనగర్‌లో టీఎన్జీవోల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి) : కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలు, హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది. డిసెంబర్ 12న భారీ ర్యాలీ: ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న నిర్వహించనున్న భారీ ర్యాలీకి టీఎన్జీవో కేంద్ర సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సీపీఎస్‌పై ప్రభుత్వం వెంటనే కమిటీని ఏర్పాటు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణకు సంబంధించి కమిటీ త్వరగా వేసే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ కమిటీ నివేదికను త్వరగా తెప్పించుకొని, ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.అదేవిధంగా, నెట్‌వర్క్ హాస్పిటల్ సర్వీసెస్ పరిధిలో ఉద్యోగులకు అందించే వైద్య సేవల విషయంలో ఏ ఉద్యోగి ఆసుపత్రుల్లో ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆసుపత్రులు ఉద్యోగుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. ఏదైనా సందర్భంలో అదనపు చార్జులు కానీ డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేసినటువంటి ఆస్పత్రుల వివరాలు సంఘానికి తెలుపవలసిందిగా కోరడం జరిగింది. ఇతర ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్, నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం



సిరికొండ నవంబర్ 13 (జనం సాక్షి)మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు . భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి చెప్పారు.విద్యార్థులే కేంద్రబిందువుగా సాగిన ఈ వేడుకల్లో చిన్నారుల ప్రతిభ, సృజనాత్మకత, ఉత్సాహం ప్రతిబింబించాయి.విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ పాఠ్యాంశాలను బోధించడం, తోటి విద్యార్థులకు విషయాలను వివరించడం ద్వారా తమలోని బోధనా నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, వారి కృషి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర ఎంతటి గొప్పదో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. బాలలే భావి భారత పౌరులని, వారి ఆలోచనలు, ఆశయాలు, ప్రతిభకు సరైన ప్రోత్సాహం అందించినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, వారిని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కూడా విద్యాసంస్థల ముఖ్యమైన బాధ్యత అని తెలిపారు .విద్యార్థుల ఆనందమే పాఠశాల ఆనందమని, వారి విజయాలే ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన అధికారి

పారదర్శకంగా పనులు నిర్వహించాలి: ప్రత్యేక అధికారి



పెద్ద కొడపగల్ నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని శివాపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి బలరాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరు పట్టికను తనిఖీ చేసి కేవలం హాజరు కోసం వచ్చేవారికి ఫోటో తీయవద్దన్నారు. పారదర్శకంగా పనులు కొనసాగాలని, కొలతల ప్రకారం పనులు చేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్, సర్పంచ్ ఉత్తమ్ రావ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ గురునాథ్, కూలీలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

కాంగ్రెస్ లో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ల చేరిక

కండువాలు కప్పి సాదరనంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి:కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గణేష్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ వాస్తవాలను గుర్తించిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుండగా పార్టీ నాయకులు అందరూ ఐక్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న..సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పార్టీలో చేరిన గణేష్,లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అమోఘమని పేర్కొన్నారు. అభివృద్ధి కోసమే పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిచ్ పల్లి మండల అధ్యక్షులు అంబర్ సింగ్, డి డి సి ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, రామచందర్ గౌడ్, తారాచంద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంతి హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



ఆర్మూర్,నవంబర్ 13(జనంసాక్షి):ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉత్సాహ భరితంగా జరిగాయి.భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి పాఠశాల డైరెక్టర్ శశాంక్ రెడ్డి, ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి,ఉపాధ్యాయులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు పత్రాలు ప్రదానం చేశారు.పాఠశాల డైరెక్టర్ శశాంక్ రెడ్డి, ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ పిల్లలే మన దేశానికి నిజమైన సంపదన్నారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో ఎదిగి పెద్దలను గౌరవిస్తూ ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలన్నారు.పిల్లల చదువుతో పాటు ఆటలు, కళలు కూడా ముఖ్యమని, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

బొమ్మనపల్లిలో 'ఖేతి బచావో అభియాన్' అవగాహన సదస్సు



చిగురుమామిడి బొమ్మనపల్లి : బొమ్మనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక అధ్యక్షతన 'ఖేతి బచావో అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కేవీకే శాస్త్రవేత్త (ఫుడ్ సైన్స్) ప్రశాంతి మాట్లాడుతూ.. మహిళలు పోషకాహారంపై అవగాహన పెంచుకుని కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.స్వయం ఉపాధి,వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.అనంతరం వ్యవసాయ అధికారి టి. పున్నం చందర్ రైతులకు నేల ఆరోగ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి,భూసారాన్ని బట్టి సమతుల ఎరువులు,సేంద్రియ,జీవ ఎరువులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమం చివరలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు, జీవన ఎరువులు,ట్రైకోడెర్మాను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరీష్,ప్యాక్స్ రెక్టర్ తిరుపతి,నాయకులు బి.దేవేందర్ రెడ్డి,ఏఈవోలు వి.అఖిల,సిహెచ్. రాకేష్ మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేజీబీవీలో వెట్ స్వీపర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



గన్నేరువరం, నవంబర్ 13 (జనంసాక్షి): గన్నేరువరం మండలం తిమ్మాపూర్ లో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) యందు వెట్ స్వీపర్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన గన్నేరువరం మండలంలోని మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మండల విద్యాధికారి కె. రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఇందుకు అర్హులని ఆయన తెలిపారు. అర్హత కలిగిన మహిళలు తమ దరఖాస్తు ఫారాలను గన్నేరువరం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాల యంలో ఈ నెల 17వ తేదీ లోపల సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను త్రీ మెన్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి, పూర్తి పారదర్శకంగా నియామకం చేస్తామని కె. రామయ్య తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన ఉపసర్పంచ్ విజయ్ కుమార్



శంకరపట్నం నవంబర్ 13 జనం సాక్షిశంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ ఉపసర్పంచ్, కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్ హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హరీశ్‌రావు సూచించినట్లు విజయ్ కుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించినట్లు పేర్కొన్నారు.

అండర్-17 బాస్కెట్‌బాల్ బాలుర టోర్నీకి అబ్జర్వర్‌గా ఏ. రమేష్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి: ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు కరీంనగర్‌లో నిర్వహించనున్న అండర్-17 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ బాలుర టోర్నమెంట్‌కు అబ్జర్వర్‌గా జన్నేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పీడీ ఏ. రమేష్ నియమితులయ్యారు.ఈ విషయాన్ని మండల విద్యాధికారి, జన్నేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సక్కి అశోక్ తెలిపారు. అబ్జర్వర్‌గా నియమితులైన ఏ. రమేష్‌ను పీఈటీఏ టీఎస్ అధ్యక్షులు అబ్బాపూర్ రవీందర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావుతో పాటు జన్నేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి) : విద్యార్థుల జీవితంలో క్రీడలు చాలా ప్రభావితం చేస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనటానికి ఆసక్తి ప్రదర్శించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినుత్నంగా నిర్వహించినటువంటి విక్టరీ ల్యాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు .ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో క్రీడా పతాకాన్ని ఎగురవేసి, వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి క్రీడలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్రీడా దిగ్గజాల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం సాధన చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు మాత్రమే విజయానికి కొలమానం కాదని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగడమే నిజమైన విజయమని ఉద్బోధించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి ప్రదేశించినటు వంటి మాక్ డ్రిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలను అభినందిస్తూ, ప్రతి ఒక్కరిలోనూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.'విజయం అనేది ఒక్కరోజులో సాధించేది కాదని నిరంతర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో నిర్మించుకునే ప్రయాణం' అనే సందేశాన్ని చాటుతూ నిర్వహించిన విక్టరీ ల్యాప్ వేడుకలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి. అదేవిధంగా వివిధ క్రీడల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులందరూ వివిధ పాటల మీద నృత్యాలు చేశారు. తుజ్మే రబ్ దిక్త హై, యాలలో.. యాలలో ఇరుముడి చిత్రం నుండి పాట నృత్యాలు అత్యంత ఆకట్టుకుని, స్ఫూర్తినింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

రేకొండ గుట్టపై శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ



చిగురుమామిడి నవంబర్ 13 (జనంసాక్షి):రేకొండ గుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి నూతన ఆలయ నిర్మాణ భూమి పూజ మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు,గ్రామ పెద్దలు ముఖ్య అతిథులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.మొక్కిన మొక్కులను వెంటనే తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తూ,ఎన్నో దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి నూతన ఆలయ నిర్మాణం జరగనుండటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆలయ నిర్మాణ కల త్వరలోనే సాకారం కాబోతుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాజీఎమ్మెల్యే,ఆలయ గౌరవ అధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ భగవంతుని ఆలయ నిర్మాణం అనేది ఒక మహా యజ్ఞమని,ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతోనే ఇది విజయవంతంగా పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యంలో భక్తులు,దాతలు తమ వంతు బాధ్యతగా ధన,వస్తు రూపేణా విరాళాలు అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.ఇప్పటివరకు ఆలయ నిర్మాణం కోసం సహకరించిన భక్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వేడుకకు విచ్చేసిన ముఖ్య అతిథులను ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక వేణు,కమిటీ సభ్యులు శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనకయ్య,సర్పంచ్ అల్లెపు సంపత్,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,శ్రీ పాంబండ పంచముఖ ఆంజనేయ పీఠం శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హృమేష్ స్వామీజీ,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త ఐరెడ్డి భాస్కర్ రెడ్డి,బిల్ల జైపాల్ రెడ్డి,బిల్ల ప్రభాకర్ రెడ్డి,చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, న్యాయవాది దేవదాస్,చాడ శ్రీధర్ రెడ్డి,బడుకొలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,తెరాల సత్యనారాయణ,బోయిని అశోక్,పూదారి వేణు గౌడ్, ముద్రకొల రాజయ్య,పోటు మల్లారెడ్డి,తెరాల అమర్,గాదేపాక సునీల్,ఆలయ కమిటీ సభ్యులు కాసాని సతీష్,అరిగెల రమేష్,కొండయ్య,పంకిర్ల రాజు, సంజీవ్,అనిల్ రెడ్డి, సందీప్ రెడ్డి,అంజయ్య,గాదేపాక రవీందర్,సదానందం,తిరుపతి రెడ్డి, సమ్మయ్య, వెంకటేష్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి తోడ్పాటును అందించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి:ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ తుది దశకు చేరిందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేందుకు రాజకీయ పార్టీలు తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు .ఐడీఓసీలో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చర్యలు, తదుపరి కార్యాచరణ గురించి వివరించారు.ఈ 26వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని, నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ అవుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో అబ్సెంట్, షిఫ్ట్, డెత్, డూప్లికేషన్ (ఏ.ఎస్.డీ.డీ) కారణాలతో పేర్లను తొలగించబడిన వారికి ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మరోమారు అవకాశం కల్పించబడుతోందని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న వారికి తాజాగా ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అనేగ్జర్ - బి, అనేగ్జర్ - సి లను అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా బీ.ఎల్.ఓలు ఇళ్లకు వెళ్లి వారికి అందించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబడకూడదనే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న వారి విషయంలో మరోమారు అవకాశం కల్పిస్తోందని అన్నారు. ఎక్కడైనా అర్హులైన వారి పేరు పొరపాటుగా తొలగించబడితే, ఈ ప్రక్రియ ద్వారా తుది జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. అబ్సెంట్, షిఫ్ట్, డూప్లికేషన్ జాబితాలో ఉన్న వారిని వ్యక్తిగతంగా, ఎస్.ఎం.ఎస్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి



సిరికొండ నవంబర్ 13 (జనం సాక్షి):విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా నైపుణ్యాలను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా సలహాదారు ఆర్. నర్సయ్య అన్నారు.జన విజ్ఞాన వేదిక , సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ – 2026 లో భాగంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ముందుగా గోడ ప్రతులను, కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రజల కోసం, ప్రగతి కోసం, శాంతి కోసం, దేశం కోసం, స్వావలంబన కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ అనే నినాదాల స్ఫూర్తితో విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి పరిశీలనా శక్తిని , సృజనాత్మకతను పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికితీయడమే జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశమన్నారు.విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అత్యంత అవసరమని,నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని గుడ్డిగా నమ్మకుండా, ప్రశ్నించడం, పరిశీలించడం, నిరూపణ చేయడం ద్వారానే నిజాన్ని తెలుసుకోగలమని విద్యార్థులకు వివరించారు. మూఢనమ్మకాల నిర్మూలనకు, సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విజ్ఞాన శాస్త్రం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథనిలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



మంథని, నవంబర్ 13, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల నూతనంగా నియామకమైన ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బోయిని నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బోయిని నారాయణ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, బీజేపీ ద్వారానే బీసీల అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీలు అంతా బీజేపీ వెంట కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, మంథని నియోజకవర్గ కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, ఓబీసీ మోర్చా మంథని మండల అధ్యక్షులు రేపాక శంకర్, ఓబీసీ మోర్చా మంథని పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేష్, బీజేపీ మాజీ మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, చిలువేరి సతీష్, బీజేపీ పట్టణ కార్యదర్శి సామల అశోక్, ఆయింటి మల్లేష్, మియాపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెడు అలవాట్లు, సెల్ ఫోన్ వినియోగంపై అవగాహన



టాస్క్ ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్, షీ టీమ్ కానిస్టేబుల్ స్వప్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



గన్నేరువరం, నవంబర్ 13 (జనంసాక్షి):విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని టాస్క్ ఫోర్స్ ఎస్సై, మానవ అక్రమ రవాణా కరీంనగర్ జిల్లా ఇంచార్జి మామిడాల సురేందర్ పిలుపునిచ్చారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెడు అలవాట్లు, సెల్ ఫోన్ వినియోగం, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్, షీ టీమ్ కానిస్టేబుల్ స్వప్న,హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, హాజరై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఎస్సై మామిడాల సురేందర్ మాట్లాడుతూ..విద్యార్థి దశే జీవితానికి పునాది అని, ఈ దశలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ అవసరమే కానీ, దానిని అతిగా వాడటం వల్ల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు మూడు దెబ్బతింటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, వారు పంపే లింకులు, మెసేజ్ లు తెరవవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు ఎవరికీ పంపవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ముందుగా స్నేహంగా మాట్లాడి, తర్వాత బ్లాక్ మెయిల్ చేస్తారని, అలాంటి వారి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఆన్ లైన్ లో ఎవరైనా డబ్బులు పంపమని, ఓటీపీ అడిగినా, ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పినా నమ్మవద్దని, అది సైబర్ మోసమని గుర్తించాలని అన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే లి1930లి సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గుట్కా, పాన్ మసాలా, సిగరెట్, మద్యం వంటి చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒక్కసారి అలవాటు పడితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందని అన్నారు. స్నేహితుల ఒత్తిడికి లోనై చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, మంచి స్నేహితులను ఎంచుకోవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా ముఠాలు పేద విద్యార్థులను, బాలికలను ఉద్యోగాలు, పెళ్లి పేరుతో మోసం చేసి తీసుకెళ్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, బాల్య వివాహాల వల్ల చదువు ఆగిపోయి, ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారి కలలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. ఏదైనా సమస్య వస్తే భయపడకుండా 100, 112, 1098 చైల్డ్ లైన్, 1930 సైబర్ క్రైమ్ నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

కాటేపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



పెద్ద కొడప్గల్ నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు మాట్లాడుతూ.. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం చాలా సంతోషంగా అనిపించిందని, చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉపాధ్యాయులు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు యాదవ్, శంకర్, లలిత, సునీత, సుజాత, మంజుల, అశోక్, విద్యార్థులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రంలో జనజాతీయ గౌరవ దివాస్



మల్యాల నవంబర్ 13 (జనం సాక్షి)జనజాతీయ గౌరవ దివాస్ సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని మూడవ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే మరియు అక్షరాభ్యాసం నిర్వహించారు.తల్లులకు పిల్లలకు గిరిజన జాతీయ సంస్కృతి గురించి వారికార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ రాణి, ప్రధాన ఉపాధ్యాయుడు రాజు కిషోర్,తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

కాళోజి ఆశయాలు, సాహిత్య సేవలు చిరస్మరణీయం

కాళోజికి ఘన నివాళులర్పించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



కరీంనగర్ లీగల్, నవంబర్ 13, (జనం సాక్షి)తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ డాక్టర్ కాళోజి నారాయణరావు 24వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని 19వ డివిజన్ కాళోజి నగర్‌లో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి--కృష్ణ గౌడ్ పాల్గొని కాళోజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సుధగోని మాధవి--కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడని కొనియాడారు. ఆయన సాహిత్య సేవలు, ప్రజా చైతన్య స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు గాజే శివ, ఎన్నం ప్రకాష్, కాళోజి నగర్ అధ్యక్షులు రమణారెడ్డి, మహేందర్ రెడ్డి, జంపయ్య, గౌడ, ముదిరాజ్ సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థులే ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయులే విద్యార్థులు!



శంకరపట్నం నవంబర్ 13 జనం సాక్షిబాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరపట్నం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ సీనియర్ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి వివిధ సబ్జెక్టుల్లో పాఠాలు బోధించారు. మరోవైపు ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారి ప్రార్థనా సమావేశంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహణ



చిగురుమామిడి/రేగొండ నవంబర్ 13(జనంసాక్షి):బాలల దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.లింగాల ఎక్స్ రోడ్డులోని ఎంజేపీ గాంధీనగర్ బాలికల పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన ఎం.అక్షిత,ఐ.మోక్ష (వ్యాసరచన), సీహెచ్.అక్షిత,పి.శివాజీ (చిత్రలేఖనం)లకు శంకరనారాయణ డిక్షనరీలు,షీల్డులను బహుమతులుగా అందజేశారు.ప్రిన్సిపాల్ జి.విజయ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.ట్రస్ట్ నిర్వాహకులు, రిటైర్డ్ టీచర్ డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ 2011 నుండి తమ ట్రస్టు ద్వారా పేదలకు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.కరుణ,ఆర్. విజయలక్ష్మి,కేఎంఏ ప్రియదర్శిని,ఎస్. రోజా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుబ్బ మల్లన్న స్వామి కళ్యాణ జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన వొడితల ప్రణవ్



జమ్మికుంట, నవంబర్ 13 (జనం సాక్షి):హుజురాబాద్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో వచ్చే నెల నుండి జరిగే మల్లికార్జున స్వామి కళ్యాణం జాతరకు సంబంధించి పోస్టర్ ను ప్రణవ్ ఆవిష్కరించారు. తదుపరి ప్రణవ్ మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన ఈ ఆలయంలో జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,జాతరకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేయాలని కమిటీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దుబ్బ మల్లన్న చైర్మెన్ రవీందర్,కౌన్సిలర్లు,కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్.బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 13,(జనం సాక్షి):స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 70వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్. బాలబాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్.క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14,అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ పోటీల్లో పారమిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కె.సాయి విష్ణేష్ 90 కేజీల విభాగంలో,తొమ్మిదవ తరగతి విద్యార్థిని కె.విశిష్ట 60 కేజీల విభాగంలో,ఎనిమిదవ తరగతి విద్యార్థి ఎన్.వరుణ్ రావు 40 కేజీల విభాగంలో,ఏడవ తరగతి విద్యార్థిని ఎం.అనుజ్ఞ 60 కేజీల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు పతకాలు సాధించిన విద్యార్థులను,వారికి శిక్షణ అందించిన బాక్సింగ్ కోచ్ ఎ.రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే పాఠశాల డైరెక్టర్లు ప్రసూన,రాకేష్,రశ్మిత,అనుకర్ రావు,వినోదరావు,వి.యు.ఎం. ప్రసాదరావు,హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,బాలాజీ,కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పాఠశాల విద్యలో ఇంటర్ విలీనానికి ముందు మౌలిక సమస్యలు పరిష్కరించాలి

టిఎస్ యుటిఎఫ్



జగిత్యాల బ్యూరో నవంబర్13(జనం సాక్షి)ఇంటర్మీడియట్ ను పాఠశాల విద్యలో విలీనం చేయడాన్ని టిఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తుదని అయితే ఇంటర్మీడియట్ ను పాఠశాల విద్యలో విలీనం చేసి నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఒకే క్యాంపస్ లో నిర్వహించినంత మాత్రాన పాఠశాల ల్లో మౌలిక సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకొవెల శ్యామ్ సుందర్ ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల విద్యను నర్సరీ నుండి 4వ తరగతి వరకు ప్రాథమిక, 5 నుండి 8 వరకు సెకండరీ, 9 నుండి 12 వరకు హయ్యర్ సెకండరీ అని ముక్కలు చేసినంత మాత్రాన అమాంతంగా విద్యార్థుల సంఖ్య పెరిగిపోదని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదని, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు విశ్వాసం కల్పించాలని కోరారు. ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని నియంత్రించకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత తీర్చకుండా, ఉపాధ్యాయులు, అధ్యాపకుల మధ్య ఉత్పన్నమయ్యే సర్వీసు సమస్యలను పరిష్కరించకుండా ఇంటర్మీడియట్ ను పాఠశాల విద్యలో విలీనం చేసినందువల్ల కలిగే ప్రయోజనం పెద్దగా ఉండదని టిఎస్యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నదన్నారు .విద్యారంగంలో ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు కీలక భాగస్వాములైన అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీలు

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి -- దర్యాప్తులో పారదర్శకత పాటించాలి



కామారెడ్డి నవంబర్ 13 (జనం సాక్షి)కామారెడ్డి, నవంబర్ 13: పోలీస్ శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్ దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల నమోదు వివరాలు, దర్యాప్తు పత్రాలు, పెండింగ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తూ, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఎస్ఐ రంజిత్‌కు సూచించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. నేరాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ వార్షిక తనిఖీల్లో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, ఎస్ఐ బాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు,.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

మిసిమి పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్



కమ్మర్పల్లి నవంబర్ 13(జనంసాక్షి)విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని మిసిమి పాఠశాల కరస్పాండ్ బాలి రవీందర్ అన్నారు.నవంబర్ 14 నా చాచా నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిగా అభిజిత్,తెలుగు ఉపాధ్యాయు రాలిగా దేవి శ్రీ,ఆంగ్ల ఉపాధ్యాయుడిగా మహేందర్, హిందీపండిత్గా లాస్య,పీఈటి గా రేవంత్,అటెండర్గా సాయి సిద్ధార్థ వ్యవహరించారని తెలిపారు.ఈ సందర్భంగా బాలి రవీందర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా స్కూల్ని నడిపించడం ద్వారా వారికి నాయకత్వ లక్షణాలతో పాటు బాధ్యత టీచర్ల యొక్క తపన స్వయంగా వారికి అనుభవం అవుతుందని అలాగే ఒక క్లాస్ రూమ్ లో విద్యార్థుల ముందు ధైర్యంగా మాట్లాడడం ఇలా విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో నేటి బాలలే రేపటి దేశ నాయకులుగా మారుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలి లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు షబానా,వైస్ ప్రిన్సిపాల్ రాజ శ్రీ, వాయ్యమా ఉపాధ్యాయులు సంజీవ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రీ సర్వే పై రైతులకు భూమి యజమానిలకు అవగాహన సదస్సు



ముస్తాబాద్ నవంబర్ 13 (జనం సాక్షి)ముస్తాబాద్ రైతు వేదికలో రీ-సర్వేపై సమన్వయ సమావేశం రైతులకు అవగాహన, సర్వే బృందాలకు పూర్తి సహకారం అందిస్తామని సర్పంచుల హామీమండలంలో మొర్రాపూర్ , గూడూరు గ్రామాల్లో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీధర్ బాబు , ముస్తాబాద్ రైతు వేదికలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రీ-సర్వే జరుగుతున్న మొర్రాపూర్, గూడూరు గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో లచ్చులు , డి ఐ ఓ సర్వేయర్ అధికారి, వ్యవసాయ అధికారి అనూష ఏవో, వ్యవసాయ విస్తరణ అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, రీ-సర్వే బృందం సభ్యులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు సంబంధించిన భూ రికార్డులలో పారదర్శకత ఖచ్చితత్వం సాధించేందుకు రైతులందరూ సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామ సర్వే హద్దులు ఏర్పడి చేసిన తర్వాత రైతుల యొక్క పొలం హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుంది దీని దృష్టిలో ఉంచుకొని రైతులు భూమి యజమాని నిర్వాకులు సర్వే అధికారులకు రెవెన్యూ అధికారులకు సహకరించాలని గ్రామ సర్పంచులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రా మా సర్పంచులు చిట్టి సునీత నర్సింగరావు, గాద్చర్ల శ్రీనివాస్, భుక్య రాజు నాయక్ మండల కేంద్రము వివిధ గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు

క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ఘనంగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం.. 10 ఉమ్మడి జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారుల హాజరు



కరీంనగర్ టౌన్, నవంబర్ 13, (జనం సాక్షి)క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు అన్నారు. 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీలు శుక్రవారం కరీంనగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ క్రీడలు విద్యార్థుల క్రీడా భవిష్యత్తుకు పునాదులని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడను నేర్చుకొని అందులో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించాలని కోరారు.డీసీఈబీ కార్యదర్శి బలవంతయ్య మాట్లాడుతూ క్రీడలతో స్నేహసంబంధాలు, ఐక్యత పెంపొందుతాయని తెలిపారు. జిల్లాలో పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్ క్రీడా నివేదికను సమర్పిస్తూ 10 ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, టెక్నికల్ అధికారులు పాల్గొన్నారని తెలిపారు. సెయింట్ ఆల్ఫోన్స్, సెయింట్ జాన్స్ పాఠశాలల్లోని రెండు బాస్కెట్‌బాల్ కోర్టుల్లో మూడు రోజులపాటు పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవానికి ముందు వివిధ జిల్లాల నుంచి వచ్చిన జట్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అతిథులకు గౌరవ వందనం సమర్పించాయి. చొప్పదండి సైనిక్ స్కూల్ విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శనలు ఆకట్టుకోగా, పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.పోటీల పరిశీలకులు రమేష్ (నిజామాబాద్), సునీత (మహబూబాబాద్), వ్యాఖ్యాత రామానంద తీర్థ, సెయింట్ ఆల్ఫోన్స్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి, సెయింట్ జాన్స్ రాను, ఉపాధ్యాయులు సహాయ మేరి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్, పోటీల నిర్వాహకులు డి. సత్యానంద్, జీవన్, భార్గవ్, ఫిజికల్ డైరెక్టర్లు సునీల్, అనిల్, శ్రీధర్ రావుతో పాటు సుమారు 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మనపల్లి గడిల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 1,01,116/- భారీ విరాళం



ఆలయ అభివృద్ధి కోసం చెక్కును అందజేసిన పురప్రముఖులు పులి సంపత్ కుమార్ గౌడ్

చిగురుమామిడి నవంబర్ 13(జనంసాక్షి):మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో వెలిచిన ప్రముఖ పురాతన గడిల శ్రీఆంజనేయ స్వామి దేవస్థాన పునర్నిర్మాణం,అభివృద్ధి పనుల కోసం బొమ్మనపల్లి గ్రామస్తుడు హనుమకొండలో స్థిరపడిన మేఘన ఎన్‌క్లేవ్ రియల్ ఎస్టేట్ అధినేత,గ్రామ పురప్రముఖులు పులి సంపత్ కుమార్ తన వంతుగా రూ. 1,01,116/- (ఒక లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు) శుక్రవారం విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విరాళానికి సంబంధించిన చెక్కును గడిల శ్రీ హనుమాన్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పెండ్యాల సదానందంకు ఆయన అంద జేశారు.అనంతరం పులి సంపత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ పురాతన గడిల హనుమాన్ దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో పునర్నిర్మించడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో బొమ్మనపల్లి గ్రామ ప్రజలు, రైతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో,పాడిపంటలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవా సమితి ఉపాధ్యక్షులు దరిపెల్లి సంపత్, కాసర్ల మహేందర్ పటేల్,కార్యనిర్వహణ కన్వీనర్ కత్తుల రమేష్ యాదవ్,చట్ల చంద్రమౌళి, జగ్గని ఆదినారాయణ,మాచమల్ల కనకయ్య, దరిపెల్లి సమ్మయ్య తదితర గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి రూ.5 వేల ఆర్థిక సాయం



గంభీరావుపేట, జనం సాక్షి:గంభీరావుపేటకు చెందిన యువ సైంటిస్ట్ నరాని రాకేష్ నిరుపేద విద్యార్థినికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు. చదువులో ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో ఫీజు చెల్లించలేకపోతున్న విద్యార్థిని గురించి తెలిసి వెంటనే స్పందించారు. తన వంతు సహాయంగా రూ.5 వేలు అందజేశారు. ఈ మొత్తాన్ని తన తల్లిదండ్రులు నరాని రాజయ్య, అనసూయ చేతుల మీదుగా అందించారు. రాకేష్ సేవాభావాన్ని పలువురు అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై.. స్వయం పరిపాలన దినోత్సవం



గంభీరావుపేట, నవంబర్ 13, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా బానోత్ రాకేష్, విద్యాధికారిగా ఎం. హర్షవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ వివిధ తరగతుల్లో పాఠ్యాంశాలను బోధించారు. బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, సమయపాలనలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిపై గౌరవాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.

అర్హులైన వారందరికీ పింఛన్లు అందించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోంది

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ రమేష్



గంభీరావుపేట, నవంబర్ 13 జనం సాక్షి:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ రమేష్ విమర్శించారు. వృద్ధాప్య, బీడీ కార్మికుల పింఛన్లు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా వంటి పథకాలు అర్హులైన వారికి అందడం లేదన్నారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకే కాకుండా అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులందరికీ పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని బండ రమేష్ కోరారు.

పిఆర్ కమిషనర్ వీసీని వీక్షించిన అధికారులు, సర్పంచులు

పగడ్బందీగా బాలల సభ నిర్వహించాలి: దివ్య ఐపఎస్

పెద్ద కొడపగల్ నవంబర్ 13 (జనంసాక్షి): మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ను అధికారులు, సర్పంచులు వివేక్షించారు. శనివారం బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నామమాత్రంగా కాకుండా పగడ్బందీగా కచ్చితంగా బాలల గ్రామసభ నిర్వహించాలని సూచించారు. అనుమతులు వచ్చాక మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని సర్పంచులకు సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంతో పాటు వివిజి రాంజీ ద్వారా పనులు పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు



సిరిసిల్ల టౌన్ నవంబర్ 13 (జనం సాక్షి)సిరిసిల్ల పట్టణం విద్యా నగర్‌లోని నారాయణ పాఠశాలలో ఈ నెల 11 నుంచి 13 వరకు 1 నుంచి 5వ తరగతి ఈ-ఛాంప్స్ విద్యార్థులకు నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు .పిల్లల్లో శారీరక,మానసిక దృఢత్వాన్ని,పోటీతత్వాన్ని పెంచడానికి క్రీడలు ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ టి.సృజన అన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి,డీజీఎం వెంకటరమణ రెడ్డి,కరీంనగర్ జోన్ ఏజీఎం అన్నం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు,ఆర్ అండ్ డీ వనిత,ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పాసికంటి రాజేశం ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో కేతు బచావో కార్యక్రమం



మల్యాల నవంబర్ 13 (జనం సాక్షి) మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో కేత్ బచావో అభియాన్ లో భాగంగా పంటలపై ఏలినినో ప్రభావం మరియు యాసంగిలో ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏవో కే.చంద్ర దీపక్ మాట్లాడుతూ రైతులు ఏలినినో ప్రభావము ఎక్కువగా ఉండటంవల్ల పంటలను సంరక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని యాసంగిలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నందున వరికి బదులు ఆరుతడి పంటలు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.సంధ్య,పోతారం సింగిల్ విండో చైర్మన్ కే గంగాధర్,వైస్ చైర్మన్ ఎన్.వసంత, సీఈఓ గంగాధర్,ఆర్.ఐ తిరుపతి,ఏఈఓ శ్రీలేఖ, బత్తిని శ్రీనివాస్,బద్దం తిరుపతి రెడ్డి,తిరుపతి రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



మల్యాల నవంబర్ 13 (జనం సాక్షి) మల్యాల మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పోతారం సింగిల్ విండో చైర్మన్ కొల్లూరి గంగాధర్ ప్రారంభించారు.రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఏవో చంద్రదీపక్, ఏఈఓ శ్రీలేఖ, వైస్ చైర్మన్ వసంత తిరుపతి రెడ్డి,సర్పంచుల మిల్ట్రీ శ్రీనివాస్ డైరెక్టర్లు,బద్దం కిషనరెడ్డి,బండి రవి ఫ్యాక్స్,సీఈఓ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న భారత్ సమ్మిట్ లో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు ముఖ్య నాయకులు ఒక్కో సబ్జెక్టు పై ప్రసంగించారని, ప్రపంచంలో వస్తున్న అనేక విప్లవాత్మక మార్పుల దృష్ట్యా భవిష్యత్తులో జరుపుతున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమ్మిట్ లో వివిధ దేశాల డెలిగేట్లు, భారత్ లోని వివిధ రాష్ట్రాల డెలిగేట్లు పాల్గొన్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

మల్లారం పాఠశాలలో మాక్ పార్లమెంట్ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 జనం సాక్షి:రూరల్ మండలం లోని మల్లారం లో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అన్నం గోపి హాజరై మాక్ పార్లమెంటును ఆశాంతం తిలకించి విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు భూమా గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పార్లమెంట్ వ్యవస్థను విద్యార్థులకు అవగాహన చేయించి దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మాక్ పార్లమెంట్ గైడ్ గా వ్యవహరించిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుని ఫాతిమా మేరీ మాట్లాడుతూ సోషల్ అవేర్నెస్ విద్యార్థుల్లో కల్పించే ఉద్దేశంతో పార్లమెంట్ సెషన్స్ ఏ విధంగా జరుగు తుందో విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ గంట్యాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజంలో ఉత్పన్నమగు సమస్యల పై అవగాహన కలిపించారు, విద్యార్థుల కు కల్పించే ఉద్దేశమే ఈ మాక్ పార్లమెంటని తెలియజేస్తూ మాక్ పార్లమెంట్లో పాల్గొన్న విద్యార్థులనందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్పంచ్ సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి -- ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య



సిరికొండ, నవంబర్ 13 (జనం సాక్షి): విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా నైపుణ్యాలను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా సలహాదారు ఆర్. నర్సయ్య అన్నారు.జనవిజ్ఞాన వేదిక మరియు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు-2026లో భాగంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు .ముందుగా చెకుముకి సైన్స్ సంబరాలు-2026కు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రగతి కోసం, శాంతి కోసం, దేశం కోసం, స్వావలంబన కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ అనే నినాదాల స్ఫూర్తితో విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తిని కలిగించడం, పరిశీలనా శక్తిని పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడం, సృజనాత్మకతను ప్రోత్సహించడం, వారిలో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీయడమే జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరమని, నిత్యజీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించడం, పరిశీలించడం, నిరూపించడం ద్వారానే వాస్తవాలను తెలుసుకోగలమని వివరించారు. మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలను తొలగించి సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విజ్ఞానశాస్త్రం ఎంతగానో దోహదపడుతుందని, ఆధునిక సమాజ పురోగతికి సైన్స్ మూలస్తంభమని తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థి ఎంపిక



సిరికొండ, నవంబర్ 13 (జనం సాక్షి): ఈ నెల 14, 15 తేదీల్లో కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2026 (అండర్-17) బాలుర విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి దేగావత్ ప్రదీప్ ఎంపికయ్యాడు.ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రదీప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థి ప్రదీప్‌కు జ్ఞాపికను అందజేసి అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, నిరంతర సాధనతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదగడం అభినంద నీయమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్, మౌనికతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి ప్రదీప్‌ను అభినందించారు.

కామారెడ్డి మున్సిపల్ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్ నిరసన



కామారెడ్డి నవంబర్ 13 (జనం సాక్షి)పట్టణ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా స్పందన కరువు.. పోడియం ముందు కూర్చొని నిరసన కామారెడ్డి: పట్టణంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవ డంతో బీజేపీ కౌన్సిలర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో నిరసనకు దిగారు. సమావేశం జరుగుతున్న సమయంలో పోడియం ముందు కూర్చొని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ప్రజాప్రతినిధులు పలుమార్లు సమస్యలను ప్రస్తావించినప్పటికీ పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని నిరసన వ్యక్తం చేసిన కౌన్సిలర్లు పేర్కొన్నారు.మున్సిపల్ సమావేశాలు కేవలం తీర్మానాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే వేదికలుగా మారాలని ఆయన డిమాండ్ చేశారు.అన్నది పట్టణ ప్రజల్లో చర్చకు దారితీస్తోంది.

సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన

ఎస్సై దీపక్ కుమార్



లింగంపేట్ నవంబర్ 13(జనం సాక్షి)లింగంపేట మండలంలోని శెట్టిపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం సైబర్ నేరాలపై లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ అధ్యక్షతనలోఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అమాయక ప్రజలు సైబర్ సైబర్ నేరాల మారినబడి నష్టపోవద్దన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎస్సైకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబర్లు అశోక్, అంజా గౌడ్, కిష్టా గౌడ్, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోచమ్మ ఉత్సవాలు సక్సెస్.. సర్పంచ్‌ను సన్మానించిన గ్రామస్తులు



రామగిరి జనం సాక్షి: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.గ్రామంలో పోచమ్మ కొలుపు ఉత్సవాలు రెండు రోజులు సక్సెస్ అయినందుకు గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో పోచమ్మ ఉత్సవాలు సక్సెస్ అయ్యాయని అన్నారు పోచమ్మ తల్లి గ్రామాన్ని చల్లగా చూడాలని ఆమె ప్రార్థించారు. ప్రతి ఐదేళ్లకొకసారి వచ్చే పోచమ్మ కొలుపు ఉత్సవాలలో పాల్గొన్న గ్రామస్తులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందేవేన కుమార్,పబ్బ మొగిలి, పబ్బ వెంకటేశ్, జక్కుల చందన్,కెక్కర్ల.అశోక్, ఓర్రె సురేష్, కొండు వేణు, ముక్కెర కుమార్, కెక్కర్ల మోహన్, ధర్మల సంజీవ్, ముక్కెర మోహన్, మన్నాల రాహుల్, బెజ్జాల లక్కీ తిరుపతి, జక్కుల రాజయ్య, మండల శంకర్, బాద్రపు కృష్ణమూర్తి, బోగే సతీష్, దాసరి మల్లి, కెక్కర్ల సమ్మయ్య, ఉడుత అనిల్, కండె కిష్టయ్య, పనగంటి ప్రశాంత్,కొండ పర్తి నరసింహ చారి,కొండ పర్తి అమరేందర్ చారి, కేశవేన మల్లేష్, నగునూరి సతీష్, పనగంటి వీరేశం, అబ్బా నరేష్ , జక్కుల మహేష్, బెజ్జల శంకర్, బెజ్జల రమేష్, మన్నల.సతీష్, ధంకా రాజ్ కుమార్, ధంకా సధిం, బెజ్జాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో మండల స్థాయి ర్యాంకు తెచ్చిన విద్యార్థికి శ్రీరామ్ చిట్స్ ఆర్థిక సహాయం



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 13, (జనంసాక్షి) : పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సూర స్నేహలతకు శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 10వేల రూపాయలు శుక్రవారం అందించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణపూర్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సూర స్నేహలత అనే విద్యార్థికి గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, ఉపసర్పంచ్ మధుసుధన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధుల మేనేజర్ అనిల్ కుమార్, సేల్స్‌ఆఫీసర్స్ షాడ ప్రసాద్, సేల్స్ మేనేజర్స్ కె. వెంకటేష్, జి. ఉమేష్, సిహెచ్. ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్ కిషన్‌లు 10వేల రూపాయలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మండల స్థాయిలో ప్రోత్సహిస్తూ 10వేల రూపాయలు అందించడం సంతోషమని, ఇలాంటి పారితోషికం విద్యార్థులలో కొత్త ఉత్సహాన్ని నింపుతూ ప్రోత్సాహం అందిస్తుందని ఈ విద్యా సంవత్సరం మా ఊరు విద్యార్థినికి రావడం సంతోషమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధాయులు ఆకునూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెరిగి అందరు విద్యార్థులు చక్కగా చదివే అవకాశం ఉంటుందని ఇలాంటి ప్రోత్సహకాలు మరిన్ని సంస్థలు శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగాల రాజు, ప్రశాంత్, ఆనందం, గోనె బాల్‌రెడ్డి, రామచంద్రరావు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి హన్మాజిపేట విద్యార్థుల ప్రాజెక్ట్ ఎంపిక



వేములవాడ రూరల్, నవంబర్ 13 (జనంసాక్షి) : జిల్లా స్థాయి 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో హన్మాజిపేట పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థులు బుర్ర తపస్వి, లింగంపల్లి మనస్విని ప్రతిభ కనబరిచారు.జిల్లా విద్యాధికారి విజయ సాగర్ వారికి జ్ఞాపిక అందజేశారు. గైడ్ టీచర్ ఎం. కిషన్ ఆధ్వర్యంలో, వాడిపోయిన పువ్వులతో పర్యావరణ హిత అగరబత్తులను తయారు చేసే 'వర్షిప్ వెల్త్' ప్రాజెక్టును వీరు రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హెచ్ఎం చిట్నేని శ్రీకాంత్ రావు, సర్పంచ్ జంకే మధు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

మోటార్ సైకిల్ మీద నుండి పడి వ్యక్తి మృతి



కథలాపూర్ నవంబర్ 14 (జనం సాక్షి) : కథలాపూర్ మండలంలోని భూషణ్ రావు పేట గ్రామానికి చెందిన తెడ్డు లక్ష్మణ్ తేదీ 11-11-2026 రోజున రాత్రి 8 గంటలకు కథలాపూర్ కి పని మీద వెళ్లి తన ఇంటికి ఇంకా తిరిగి రాలేదని తన కొడుకు అయిన తెడ్డు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, ఈరోజు అనగా తేదీ 13- 11- 2026 రోజున ఉదయం 7 గంటల 30 నిమిషాలకు రాచర్ల రవి అనే వ్యక్తి కథలాపూర్ గ్రామ శివారులోని గుంటి పెరమాలు టెంపుల్ వద్ద కాలకృత్యాలు తీర్చుకోవడానికి అటువైపు వెళ్ళగా ఆ పక్కన ఉన్న కల్వర్టు వద్ద స్ప్లెండర్ ప్లస్ బైక్ పడి ఉండగా అటుగా చూడగా అట్టి బైక్ కింద ఒక వ్యక్తి శవం కనిపించగా వెంటనే కథలాపూర్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా, పోలీసు వారు వెళ్లి దర్యాప్తు చేసి భూషణ్ రావు పేట గ్రామానికి చెందిన తెడ్డు శేఖర్ కు తెలుపగా వెంటనే వచ్చి అతను చూసి తన తండ్రిగా గుర్తుపట్టడం జరిగింది తన తండ్రి 11-11-2026 రోజున రాత్రి కథలాపూర్ కి తన యొక్క బైక్ పై వెళుతుండగా అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లి అదుపుతప్పి కల్వర్టులో పడిపోవడం వల్ల తన తండ్రి మృతి చెందాడని మృతుని కొడుకు అయిన తెడ్డు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేసినారు

శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ నవంబర్13(జనంసాక్షి) : శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారానే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనను నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వేములవాడ రైతు విజ్ఞాన కేంద్రం, సిరిసిల్ల బాబు జగ్జీవన్ రామ్ కేంద్రం, పొలాస వ్యవసాయ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేల సారాన్ని బట్టి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ఆయన ఆసక్తిగా సందర్శించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలు, పంటల మార్పిడి, నేల సార పరీక్షలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకుని వారిని అభినందించారు.

వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుని సాహిత్య నీరాజనం

'నీలకంఠ శతకం' సమర్పణ

భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

ఆరు నెలల శ్రమతో రచించిన శతక గ్రంథం అందజేత



వేములవాడ నవంబర్ 13 (జనంసాక్షి):ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో ఓ భక్తుడు తన సాహిత్య భక్తిని చాటుకున్నారు. రాజన్న ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గత ఆరు నెలలుగా తాను రచించిన 'నీలకంఠ శతకం' గ్రంథాన్ని స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాళ్ళ రామన్నపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాజిరెడ్డి గతంలో 'సింగిరెడ్డి శతకం', 'రామ శతకం'లను రచించారు. తాజాగా సమాజంలోని వాస్తవాలను కళ్ళకు కడుతూ, స్వామివారికి తన అంతరంగాన్ని విన్నవించుకునే రీతిలో తన మూడో రచనైన 'నీలకంఠ శతకం'ను పూర్తి చేసి ఆలయానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు రాజిరెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి శేషవస్త్రం , లడ్డు ప్రసాదాన్ని అందజేసి వారిని సత్కరించారు. స్వామివారిపై భక్తితో శతకాలు రచించి సమర్పించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

కోరేం గ్రామంలో ఫామ్‌పాండ్ పనులను పరిశీలించిన డీఆర్డీఓ లక్ష్మీనారాయణ



బోయిన్‌పల్లి నవంబర్ 13 (జనం సాక్షి) : బోయిన్‌పల్లి మండలం కోరేం గ్రామంలో వీబీజీ రామ్ పథకం కింద చేపడుతున్న ఫామ్‌పాండ్ నిర్మాణ పనులను శుక్రవారం డీఆర్డీఓ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫామ్‌పాండ్‌ల నిర్మాణం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ అవసరాలకు నీటి వినియోగం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంపుక మాధవి ఆనంద్ ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీధర్, ఏపీఓ సబిత, టీఏ మహేష్ , పీఎస్, ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.